Sakshi 01-17/04/23

# హైదరాబాద్ మెట్రో రైల్‌కు 8 అవార్డులు



సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ మెట్రో రైల్ అవార్డుల పంట పండించుకుంది. ఏడో తెలంగాణ గార్డెన్ ఫెస్టివల్‌లో మెట్రో రైల్‌కు పచ్చదనంలో 8 అవార్డులు లభించాయి. రెండో రోలింగ్ ట్రోఫీలను గెలుచుకుంది. మెట్రో రైల్ హార్టికల్చర్ అధికారి సాయినాథ్ తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. నగరంలోని మెట్రో కారిడార్‌లు, మియాపూర్, రసూల్‌పురాలోని హెచ్‌ఎంఆర్‌ఎల్ కార్యాలయం, తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పచ్చదనాన్ని పెంపొందించినట్లు హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. మెట్రో రైల్‌కు ఉన్న తక్కువ స్థలాల్లోనే అద్భుతమైన థీమ్ పార్కులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.